# ప్రతి గుండెను...
# గుడిసెను తాకేలా..

- విద్యా, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా అడుగులు..
- గ్రామాల్లో, తండల్లో, పంచాయతీల్లో ప్రజల్లోకి వెళ్లనున్న గడల
- వివిధ కుల సంఘాలు మద్దతు
- కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేస్తాం
- మాదిగ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు

## 13 నుండి గడప గడపకు గడల



**శ్యామ్, ఆగస్టు 10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో, తండల్లో, పంచాయతీల్లోని ప్రతి గుండెను... గుడిసెను తాకేలా.. వారికి విద్యా, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా వారు అడుగులు వేస్తూ... కొత్త కొత్తగూడెం నిర్మాణానికి నాంది పలుకుతూ.. ఈ నెల 13 నుండి గడప గడపకు గడల కార్యక్రమం ఆరంభం కానున్నది. గ్రామాల్లో, తండల్లో, పంచాయతీల్లో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు వెళ్లి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయనున్నారు. అందుకు గడప గడపకు గడల తదుపరి కార్యాచరణను ట్రస్ట్ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేస్తామని అన్ని సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీనగర్ కాలనీ జనహిత కార్యాలయంలో గురువారం జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, తండల్లో, పంచాయితీల్లో గడప గడపకు గడల కార్యక్రమం ద్వారా గడలగారు ప్రజల్లోకి వెళ్ళనున్నట్లు మాదిగ జేఏసి మోదుగు జోగారావు ప్రకటించారు. కొత్తగూడెం అభివృద్ధి అంటే ప్రజల లో మార్పు రావాలని వారి జీవిత విధానంలో మార్పును కోరుకుంటున్నట్లు, ప్రతి గడపకు చెం దిన సమస్యను విద్యా, వైద్యం, ఉపాధి వంటి అనేక ఆర్థిక సమస్యల పరిష్కార దిశగా అడుగు లుంటాయని ప్రజలందరూ ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి తమ పూర్తి మద్దతుతో పాటు పెద్ద ఎత్తున ఈ ప్రోగ్రామ్‌ని విజయవంతం చేస్తామని వివిధ కుల సంఘాలు మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, బిసి సంఘం నాయకులు సంపత్, సంతు సేవాలాల్ సంఘం మాలోత్ శివ నాయక్, లంబాడ జిల్లా కార్యదర్శి తేజావత్ సతీష్, బిసి వడ్డెర సంఘం నాయకులు ఓర్స్ సాయి కుమార్, తుడుం దెబ్బ నాయకులు వజ్జ వాసు, మైనార్టీ నాయకులు హర్షద్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా నాయకులు కిరణ్ మిట్టపల్లి, అరెళ్ల శ్రీను, చర్పా అశోక్ పుదరి శామ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం కమిటీ సభ్యులను
# అభినందించిన కమిషనర్

**శ్యామ్, ఆగస్టు 10(కెరటం ప్రతినిధి)**

"తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి"లో కొత్తగూడెం పురపాలక సంఘము నుండి ఎన్నికైన కమిటీ సభ్యులను కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ అభినందించిన సత్కరించారు. కొత్తగూ డెం పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరము యందు గురువారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, అశోక్ చౌహాన్, సెక్రెటరి ఎల్.వి.సత్య నారాయణ, ఆఫీస్ సెక్రెటరి ఎ.శేషు, స్పోర్ట్స్ సెక్రెటరి వై రాజశేఖర్, పబ్లిసిటి సెక్రెటరి కుసుమ రవి, ఈ.సి మెంబరులుగా శిరీష ఎన్నుకోబ డినారు. వారిని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శాలువ, బోకేతో సన్మానించడం జరిగినది. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుచూ ఈ జిల్లా కమిటి ఆద్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులకు ఉద్యోగ రిత్యా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరిం చుటకు సత్వరమే చర్యలు తీసుకోనవలసినదిగా సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు సత్కరించారు. ఇట్టి సన్మాన కార్యక్రంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్, మున్సిపల్ మేనేజరు, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాలీ గ్రాండ్ సక్సెస్..

- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావడ్యా పూర్ణ



**శ్యామ్, ఆగస్టు 10(కెరటం ప్రతినిధి)**

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వనమా వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు స్టే విధించిన అనంతరం తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గానికి వచ్చిన వనమా వెంకటేశ్వరరావుకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వనమా అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని నాయకుల గూడెం నుంచి లక్ష్మిదేవిపల్లిలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపాలెం మండలం నుండి భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, వనమా అభిమానులకు బిఆర్ఎస్ లక్ష్మీదేవీపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ర్యాలీ విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుకి స్వాగతం పలికేందుకు సుమారు 5000 వేల బైక్‌లతో నిర్వహించిన ర్యాలీలో లక్ష్మీదేవిపల్లి మండలం నుండి విచ్చేసి ఈ కార్యక్రమంలో భాగస్వాములై, ఈ యొక్క ర్యాలీని విజయవంతం చేసిన మండల ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆమోదంతో గెలుపొందిన వనమా వెంకటేశ్వరరా వుకు సుప్రీంకోర్టుతో తీర్పులను అనుకూల జడ్జిమెంట్ వస్తుందని, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, కొత్తగూడెం అభివృద్ధికి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శక్తివంఛన లేకుండా కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ లక్ష్మీదేవీపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ తెలిపారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం...

**శ్యామ్, ఆగస్టు 10(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని లెప్రసీ కాలనీలో పేదలకు, వికలాంగులకు వ్యాధిగ్రస్థులకు లయన్స్ క్లబ్ అఫ్ కొత్తగూడెం మిల్లినియం వారి ఆధ్వర్యంలో జెడ్.సి లయన్ వెంకట పుల్లయ్య సహాకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిపిఆర్‌వో శీలం శ్రీనివాస్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. అనంరతం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్, లయన్ గుత్తుల శ్రీనివాస్, సెక్రటరీ లయన్ బానోత్ సక్కు, ట్రెజరర్ లయన్ మూడు బాలు, లయన్ గుత్తుల విజయలక్ష్మి, లయన్ కమలా రాణి, లయన్ నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

